# 82. (722)

## “ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము”

## కొలస్స 1:18

పల్లవి: అసమానుండగు ఓ క్రీస్తు – అద్వితీయుండగు దేవా
అల్ఫాయు ఓ మేగ (2) – నీవే ప్రభువా (2)

1. ఇహపరములలో నీ జన్మ – మహానందము కలిగించె
అభయము నిచ్చి మాకు – భయభీతిని బాపితివి
భయభీతిని బాపితివి ॥అసమా॥

2. నీ జీవిత వాక్కులన్ని – సజీవము జనులందరికి
పావనుడా ప్రభుయేసు – అవనికి మాదిరి నీవే ॥అసమా॥

3. మరణము గెల్చిన మా ప్రభువా – పరమ దేవుడవు నీవే
సాతానున్ ఓడించి – నీతిగా మము తీర్చితివి ॥అసమా॥

4. పాప శాపముల బాపితివే – చూపితివే పరమదారి
శక్తి గల ఓ ప్రభువా – నీకే మా స్తోత్రములు ॥అసమా॥

5. విశ్వమంతట ఓ దేవా – శాశ్వతమైనది నీ ప్రేమ
జ్ఞానమునకు మించినది – ఉన్నతమైన ప్రేమ ॥అసమా॥